జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

ఆదివారం, డిసెంబర్ 7, 2025 పేజీలు: 8







### నామినేషన్ల ఉపసంహరణ పారదర్శకంగా

# నిర్వహించాలి

**ఉపసంహరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**



**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)**
నాగర్‌కర్నూలు జిల్లా బిజినపల్లి మండలంలోని పాలెం క్లస్టర్‌లో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఉపసంహరణ,ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం పరిశీలించారు.వెంకటాపూర్,పాలెం,ఖానాపూర్ పంచాయతీలలోనామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సర్పంచ్,వార్డు స్థానానికి ఉపసంహరణకు అభ్యర్థుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని,ఎలాంటి బెదిరింపులు,ఒత్తిళ్లు, ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు అభ్యర్థులతో ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని,అదేసమయంలో పోటీలో ఉన్న ఒకేఒక్క అభ్యర్థి నుంచి కూడా తాను ప్రత్యర్థుల ఉపసంహరణకు డబ్బు ఎర చూపలేదని,వేలంపాటలో పాల్గొనడం, బెదిరింపులకు పాల్పడడం వంటివి చేయలేదని ధ్రువీకరించే పత్రాన్ని తీసుకోవాలన్నారు.ఎన్నికలనిబంధనలు,మార్గదర్శకాలపై అధికారులు దృష్టి సారించాలి అని సూచించారు. అన్ని పత్రాలను సక్రమంగా నమోదు చేయడం,అభ్యర్థులకు పూర్తి సమాచారం అందించడం,ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలను సూచించారు.కలెక్టర్ వెంట బిజినపల్లి తహసిల్దార్ మునరుద్దీన్,ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.



### గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు

# కోడ్ అమల్లోనే

**ఎంసీసీ ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు - కలెక్టర్ హెచ్చరిక**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 06**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**



జిల్లాలో జరుగుతున్న మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు గ్రామాలన్నింటిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశ పోలింగ్ పూర్తయినా, రెండవ దశ పోలింగ్ జరగినా సంబంధిత గ్రామాలు మరియు మండలాల్లో ఎన్నికల కోడ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మూడో దశ ఎన్నికలు పూర్తయిన తరువాత మాత్రమే కోడ్ తొలగించబడుతుందని తెలిపారు.
ఎన్నికైన అభ్యర్థులు సహా ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాల్లో కూడా కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపీసీ ఉల్లంఘించిన వారికి ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ సాగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

### పడమటి అంజన్నకు కోనేటిలో అవబృత

# చక్రతీర్థ స్నానం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 06**
**(ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన వెలిసిన, అతి పురాతనమైన జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదు సంవత్సరాల తర్వాత శనివారం కోనేటిలో పడమటి అంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి వృత్వికులు వేధ పండితులు మంత్రాలతో ప్రధాన చివరి ఘట్టం అవభృత చక్రతీర్థ స్నానం వంశపారంపర్య ధర్మకర్త ప్రాణేశ చారి పూజలను నిర్వహించారు. శ్రీ రామనిదైవంగా కొలిచే శ్రీగురు రాఘవేంద్ర స్వామి,పడమటి ఆంజనేయ స్వామి శ్రీరామ చంద్రమూర్తి పరమ భక్తుడు కావడంతో తనకు



భక్తులు సమర్పించిన వ్యవసాయ భూముల పక్కన అతి పురాతనమైన పడమట ఆంజనేయ స్వామి దేవాలయం ఉండడంతో స్వామికి అతి విశాలమైన కోనేరును



త్రవించడం జరిగింది. గతంలో అత్యంత వైభవంగా వెలుగొందిన ఈ ప్రాంతం కొన్ని సంవత్సరాల కిందట కోనేరులో నీరు ఇంకిపోయి వడంతో కోనేరు కాస్తా నిరాధరణకు గురికావడం వనిమిటి అంజన్న ఇంటిదైవమైనావాకిటి శ్రీహరి ఎమ్మెల్యే కావడం మంత్రి కావడంతో తన సొంత డబ్బులతో కోనేటిని పునరుద్ధరణ చేసి భక్తులకు స్నానాలకు ఉపయోగంలోకి తీసుకురావడం జరిగింది పడమటి ఆంజనేయస్వామి ఉత్సవాల చివరి పూజ అత్యంత ఇష్టమైన అవభృత స్నానం చేయిచడంతో అంజన్న భక్తుల ఆనందతో జై శ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులైన రాఘవేంద్రచారి జగన్నాథరావు,ఆనంద తీర్థ,డివీ చారి, కౌశిక, కార్తీక్,అభయ్,బ్రాహ్మణ పండితులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



# భూమి జాతీయికరణ కోసం పోరాడిన మహెూన్నతుడు అంబేద్కర్

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**కొల్లాపూర్ డిసెంబర్ 6 ప్రజాజ్యోతి**

పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.తాను జీవించి ఉన్నంత కాలం భూమి జాతీయకరణ కోసం పోరాడిన మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోతుల శారద భర్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. శనివారం రోజు మల్లేశ్వరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. వ్యవస్థలో ఆర్థిక అసమానతల్ని తగ్గించేందుకు ప్రజలందరికీ సమాన భూ పంపిణీ కోసం నిరంతరం కృషి చేసి భారత రాజ్యాంగం 2000 గ్రంథాలను చదివి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన.మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు ప్రపంచం మొత్తం తిరిగి భారత రాజ్యాంగం కొరకు అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి భారత రాజ్యాంగాన్ని వర్తించే నేర్పించి చరిత్రలో నిలిచినా మహనీయుడు అంబేద్కర్ భూమిపై ప్రతి ఒక్కరికి హక్కు ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆకాంక్షిస్తే నేటి ప్రభుత్వాలు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయకపోగా ప్రాజెక్టుల పేరుతో పేదల భూములను బడా కార్పొరేట్ శక్తులు పెట్టబడుదారులకు అప్పచెబుతున్నారని విమర్శించారు.సంపద సృష్టించే కార్మిక వర్గానికి సంపదపై హక్కు ఉండాలని



సమాన పనికి సమాన వేతనం కార్మికులందరికీ ప్రజలకు పరిశ్రమలలో యాజమాన్య హక్కు వంటి అంశాలపై జీవితాంతం పోరాడి రాజ్యాంగంలో పొందుపరిచేందుకు కృషి చేసిన మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు .ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వాల సాధన కోసం నిరంతరం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు తూట్లు పొడుస్తూ నేటి పాలకులు తీసుకొస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువతరం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలందరికీ సమాన భూ పంపిణీ,కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ప్రజల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రాజ్యాంగంలో అంబేద్కర్ ఏనాడో రాశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బల్మూరు గ్రామ కమిటీ సర్పంచ్ అభ్యర్థిగా శిరీష

**- సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం ఇవ్వండి**
**ఉమ్మడి గ్రామ కమిటీ అభ్యర్థి శిరీష**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ సర్పంచ్ గ్రామ కమిటీఅభ్యర్థిగా శిరీష నామినేషన్ దాఖలు చేయడం జరిగింది . గ్రామ అభివృద్ధి కమిటీ అభ్యర్థి శిరీష మాట్లాడుతూ భూ పోరాట సమితి అధ్యక్షులు సీతారాంరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ సిపిఐ పార్టీ సహాయ సహకారం అందిస్తున్నారని శిరీష పేర్కొన్నారు. బల్మూరు గ్రామ సర్పంచ్ గా ప్రజలు తమను ఆశీర్వదిస్తే గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనతో పాటు విద్య వైద్యం, యువతకు ఉపాధి కల్పనకు తమ వంతుగా కృషి చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అదేవిధంగా భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల పక్షాన ఉంటూ రైతులు భూములు కోల్పోకుండా రోడ్డున పడకుండా అడ్డుకుంటానని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా ఉమామహేశ్వర లిఫ్ట్ ప్రాజెక్టు ద్వారా రైతులు భూములు కోల్పోతున్నారని తద్వారా ప్రాజెక్టు నిర్మించకుండా తమ సహాయ సహకారాలు ఉంటాయని ఉమ్మడి గ్రామ సమితి అభ్యర్థి శిరీష తెలిపారు. ఉమ్మడి గ్రామ అభ్యర్థి వెంట భూ పోరాట సమితి నాయకులు సీతారాం రెడ్డి, పగడాల తిరుపతయ్య, లాల్ అహ్మద్,రఫీ నాగయ్య, జి రమేష్ తదితరులు ఉన్నారు

# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో డాక్టర్.అంబేద్కర్ 69వ, వర్ధంతి

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 06ప్రజా జ్యోతి**

రాజ్యాంగ నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్వర్ధంతిని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ ఆధ్వర్యంలో డాక్టర్.అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య ప్రసంగిస్తూ డాక్టర్.అంబేద్కర్ విద్యలో అనేక ఉన్నత పట్టాలను పొంది న్యాయవాదిగా, అధ్యాపకులుగా,ఆర్థికవేత్తగా పనిచేసి,రాజ్యాంగ రూపకర్తగా భారత రాజ్యాంగాన్ని ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగముగా తీర్చిదిద్దారని,తన మేధస్సుతో దేశస్థితి గతులకు అనుకూలంగారాజ్యాంగాన్ని రూపొందించారని ఇట్టి రాజ్యాంగం తన దేశప్రజల కు మార్గదర్శనం చూపిస్తూ భారత దేశాన్ని గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచం ముందు నిలిపిందని,ప్రపంచ దేశాల్లో భారత్ కీర్తి ప్రతిష్టలను పెంచడానికి పరోక్షంగా నిరంతరం సహాయపడుతుందని అన్నారు.డా.అంబేత్కర్ జీవిత పర్యంతం కఠోర శారీరక,మెదో శ్రమతో ధీటైన కార్యాచరణతో స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం ప్రాతిపాదికన,సామాజిక విప్లవాన్ని గొప్ప ముందడుగు వేయించారని న్యాయ శాస్త్ర కోవిదుడు,రాజనీతిజ్ఞుడు,అణగారిన వర్గాల నాయకుడుగా మహిళ



హక్కుల కోసం,విమోచన కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. ప్రజలందరూ రాజ్యంగ బద్దంగా వుంటూ దేశ సార్వభౌమత్వం కాపాడడమె మనమిచ్చే నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకట్ శెట్టి,యుగంధర్ రెడ్డి,సభ్యులు పాండు,వెంకటరెడ్డి,రాములు,సంజీవ-గౌడ్,అనురాధ,సుదర్శన్ గౌడ్,పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య తండా సర్పంచ్ గా కాట్రావత్ సునీత ఏకగ్రీవ ఎన్నిక

- ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
-తాండల్లో మౌలిక వసతి కల్పనకు కృషి చేస్తా
- సర్పంచ్ కాట్రావత్ సునీత కుమార్





నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బాల్య తండా సర్పంచ్ అభ్యర్థిగా కాట్రావత్ సునీత కుమార్ ని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. బాల్య తండా నూతన సర్పంచిగా ఎన్నికైన కాట్రావత్ సునీత మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన తాండవాసుల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తండాలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అదేవిధంగా తాండాలను విద్యా వైద్యం తో పాటు యువతీ యువకులకు ఉపాధి కల్పనకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో ఉపాధి కల్పిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు అర్హులైన పేద ప్రజలకు అందిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు

# రామచంద్రపురం అభివృద్ధే లక్ష్యం

## మార్పు కోసం ఐక్యంగా ఓటు వేయండి

## - కాంగ్రెస్ అభ్యర్థి వై. నర్సింహాలు ప్రజల్లో ప్రచారం వేగవంతం

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )**

రామచంద్రపురంలో స్థానిక సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధి దిశగా నడపాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వై. నర్సింహాలు ప్రచారానికి మరింత వేగం ఇచ్చారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

"అభివృద్ధే నా ఎజెండా, రామచంద్రపురం మారాలంటే ప్రజలతో కలిసి పని చేసే నాయకత్వం అవసరం" అని నర్సింహాలు పేర్కొన్నారు. తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, వీధి దీపాలు, కాలువల నిర్మాణం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. మహిళలు, పెద్దలు, యువతతో జరిగిన సమావేశాల్లో సూచనలు స్వీకరిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంపొందిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ చేపట్టే సామర్థ్యం నర్సింహాలకే ఉందని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల స్పందనతో రామచంద్రపురంలో ఎన్నికల జోష్ మరింత ఉత్సాహంగా మారింది.



# భారత రాజ్యాంగ నిర్మాత 69వ వర్ధంతి

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 06**

:శనివారం రోజున డా.బిఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం గద్వాల ఎల్ఐసి ప్రధాన కార్యదర్శి బి.రంగారావు మాట్లాడుతూ..అంబేద్కర్ శిల్పి మాత్రమే కాదు స్వతంత్ర భారత దేశ అభివృద్ధి పురోగతికి పునాది వేసిన మహనీయుడు.కొంతమంది ఆయనను రిజర్వేషన్ల తండ్రిగా వ్యవహరిస్తారు.ఇది కొంతవరకు నిజమే అయినా,అంతకన్నా ముఖ్యంగా ఆయన దేశంలో రాజ్యాంగం మరియు పాలనాధికారం ఆధారిత న్యాయవ్యవస్థకు తండ్రిఅంబేద్కర్ మానవతను పీడించిన జాతి వ్యవస్థపై నిరంతర పోరాటం చేయకపోయుంటే భారతదేశం ఇవాళ మానుస్మృతి నీతులకు లోబడి ఉండేది అది సమానత్వానికి పూర్తిగా వ్యతిరేకం.ఆయన దూరదృష్టి వల్ల, సామాజిక వెనుకబడుదల గణనీయంగా తగ్గింది బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, చమురు,సహజ వాయువులు,బొగ్గు, ఉక్కు వంటి ప్రజా రంగ పరిశ్రమలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణిస్తూ వాటి పునాది వేశిన వాడిగా కూడా అంబేద్కర్ గుర్తింపు పొందారు.భారత ఆర్థిక వ్యవస్థ ఇవాళ దృఢంగా నిలబడటానికి ఆయన ఆలోచనల ఆధారంగా రూపొందిన విధానాలే కారణం.భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తన ప్రగతిశీల దృష్టితో,భారతదేశానికి తగిన రాజ్యాంగం తయారు చేయడంలో అంబేద్కర్ ని ప్రోత్సహించారు.ఆ బాధ్యతను అంబేద్కర్ అపూర్వ విజయం సాధించారు అంబేద్కర్ మరణ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ,ప్రజా రంగ సంస్థలను బలపరచడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించాలి.తన కాలంలో ఆర్ఎస్ఎస్ ప్రచారం చేసిన కమ్యూనల్ భావజాలం గురించి ఆయన దేశాన్ని



హెచ్చరించారు ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న మతవిభజన అంబేద్కర్ సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధంమహిళలు,కార్మికులు కూడా వివక్షకు దోపిడీకి గురవుతూనే ఉన్నారు.అయితే అంబేద్కర్ మహిళలు మరియు కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడారు. మానవ విముక్తికి ఆయన చూపిన స్ఫూర్తిదాయక విలువలను నిజమైన మార్గదర్శకులుగా తీసుకొని,సామరస్యభరితమైన,సమానతతో కూడిన,మతసౌహార్ద భారతదేశ నిర్మాణం కోసం మనం కృషి చేయాలి అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూషణ్, వాల్మీకి ఆంజనేయులు, బి.కృష్ణ,మన్యం, మునిస్వామి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ స్కీమ్ ద్వారా ఆదిశిలా క్షేత్రం అభివృద్ధి:ఎంపీ డీకే అరుణ

**మల్దకల్ 06(ప్రజా జ్యోతి డివిజన్):**

నడిగడ్డ ప్రజల ఇరవై వేల్పోయిన ఆదిశీలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రసాద్ స్కీం ద్వారా మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలిపారు.శనివారం మల్దకల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆమెకు ఆలయ చైర్మన్ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీకే అరుణ ను శాలువా చిత్రపటంతో బహూకరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ,పేదల తిరుపతి పిలువబడే మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని ప్రసాద్ స్కీం ద్వారా అభివృద్ధి పరిచేందుకు తగిన ప్రణాళిక తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారని రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు చైర్మన్ ఈవో తగు చర్యలు తీసుకోవాలని తనవంతుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రసాదు స్కీం వర్తించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరిపై స్వామి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో



పట్వారి అరవిందరావు,బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు బండల పద్మావతి వెంకట్ రాములు,మిర్జాపురం రామచంద్రారెడ్డి,మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ దామ నాగరాజు,మల్లెం దొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,దామ వెంకటేష్,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 69వవర్ధంతి

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 06 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 69వ,వర్ధంతిని జై భీమ్ భిక్షా సమితి, శ్రీ మహేంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జై భీమ్ దీక్షా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వంకేశ్వరం నిరంజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు దళిత%-బహుజనులకు స్వేచ్ఛ,స్వాతంత్రం,రాజ్యాంగ హక్కులు అందించిన మహానుభావుడు డాక్టర్. అంబేద్కర్ అని నిరంజన్ పేర్కొన్నారు. భారతరాజ్యాంగాన్ని సమగ్రంగా అమలు చేస్తే పేదరికం, కుల%-%మత వివక్షతలు తగ్గి ఆర్థిక సమానత్వం సాధ్యమవుతుందని,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం,లౌకికత్వం వంటి విలువలను రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత రాజనీతి తత్వవేత్తగా కొనియాడారు.కార్యక్రమంలో మహేంద్రనాథ్ యువజన సంఘం అధ్యక్షుడు వంకేశ్వరం శ్రీనివాసులు,మాజీ ఎంపిటీసీ కొత్తగంగాధర్,జై భీమ్ దీక్షా సమితి ప్రధాన కార్యదర్శి కొత్త పరశు రాములు,వెంకటస్వామి,వంకేశ్వరం వెంకటస్వామి,వంకేశ్వరం శివశంకర్,వై.నరేష్,వంకేశ్వరం రామస్వామి,పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**మల్దకల్ డిసెంబర్ 06(ప్రజా జ్యోతి డివిజన్):**

ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల పూజిత సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.న్యాయమూర్తికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి,అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకు దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.అనంతరం న్యాయమూర్తిని శాలువా చిత్రపటంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,చంద్రశేఖర రావు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ఏజెండాగా ముందుకెళ్తా

**– కొండారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పంబ రాధాకృష్ణ**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



తమను గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి ఆదరిస్తే గ్రామ అభివృద్ధి ఏజెండాగా ముందుకు వెళ్తానని పంబ రాధాకృష్ణ పేర్కొన్నారు. కొండారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పన తో పాటు డ్రైనేజీ విద్యుత్ పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానన్నారు. అదేవిధంగా గ్రామంలో విద్య వైద్యం యువతకు ఉపాధి కల్పన ఏకైక లక్ష్యం అన్నారు. తమను సర్పంచ్ గా గెలిపిస్తే చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అహర్నిశలు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. గతంలో కూడా సోషల్ యాక్టివిటీస్ ద్వారా స్కూల్ విద్యార్థి విద్యార్థినిలకు స్కూల్ బుక్స్ పెన్స్ ఇన్ సేవా కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## గ్రామ అభివృద్ధికి పాటు పడతా

**మన్ననూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీసర్పంచ్ అభ్యర్థి విస్లావత్ మంజుల**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

మన్ననూర్ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి తోడుపాటుగ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అందిస్తానని మన్ననూర్ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి విస్లావత్ మంజుల స్పష్టం చేశారు. నామినేషన్ వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ సర్పంచ్ గా తమను ఆదరించి గెలిపిస్తే, మన్ననూరు గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని వి మంజుల పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో విద్య వైద్యం యువతలుకు యువకులకు ఉపాధి కల్పన కల్పించే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తానని ఆమె అన్నారు. గ్రామంలో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీ విద్యుత్ పారిశుద్ధ్య పై ప్రత్యేక దృష్టి సారిస్తానని విస్లావత్ మంజుల రాజారాం వ్యాఖ్యానించారు. నన్ను ఒకసారి ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని మన్ననూరు గ్రామ ప్రజలకు విస్లావత్ మంజుల కోరారు.





# విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి





-రాష్ట్ర హైకోర్టు జస్టిస్ మాధవి దేవి
-విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలోరాణించాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 06 ప్రజా జ్యోతి**

విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు కంప్యూటర్పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర హైకోర్టుజస్టిస్ మాధవి దేవి తరంగిణి అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ను,ప్రొజెక్టర్, డిజిటల్ గదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా జస్టిస్ మాధవి దేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలతో పాటు ఈ తరానికి డిజిటల్ నైపుణ్యం అత్యంత కీలకమని టెక్నాలజీ నేర్చుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలోనైనా ముందంజలో ఉంటారని,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి అవకాశాలు అందుకోవాలని ఈసౌకర్యాలను సమర్థంగా వినియోగించి,మీ కృషితోకుటుంబానికి,సమాజానికి,మన దేశానికి గౌరవం తీసుకురావాలి,విద్యార్థులు చదువుతోపాటు క్రీడ ఇతర రంగాల్లో రాణించేలా విద్యార్థుల్లో డిజిటల్ లిటరసీ పెంపుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.ఇతర దేశంలో ఉంటూ మాతృదేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే అమెరికాలో స్థిరపడి తెలుగుడాక్టర్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందించ తగ్గ విషయమని,విద్యార్థులకు ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన డిజిటల్ విద్యను అందించేందుకు దాతలు ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్,డిజిటల్ తరగతులను విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా వినియోగించుకుని,ఆధునిక కంప్యూటర్పరిజ్ఞానాన్ని కందిపుచ్చుకోవాలని,ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో రాణించాలంటే ప్రధానంగా చదువు ఒకటే మార్గమని,విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ రాణించాలని అన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థులకు మార్గదర్శకమౌతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రణాళికల రూపొందించిప్రోత్సహించాలని గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను అభివృద్ధి చెందే విధంగా కంప్యూటర్ల వినియోగంతో పాటు ఇతర అంశాలవారీగా దృష్టి కేంద్రీకరించాలని విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే విద్య కీలకమని కలెక్టర్ సూచించారు.హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తాను 1975 లో 10వ,తరగతి విద్యార్థిగా ఈ పాఠశాల లో చదువుకుని నేడు ఈ స్థానంలో వచ్చానంటే అందుకు ఆనాటి గురువులు తమకు నేర్పిన విద్య ప్రధాన కారణమని విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని,దేశభక్తితో పాటు దైవభక్తితో రాణించి మాతృభూమికి కృషి చేసేలా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో రాణించాలని పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం పూర్వవిద్యార్థి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత, పూర్వపు విద్యార్థులు అర్థం రవి,సుధాకర్ గౌడ్, నర్సింగారెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 06:**

ప్రజాసేవలో హెూమ్ గార్డ్స్ పాత్ర అసాధారణం కమాండెంట్ శనివారం రోజున అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో10వ బెటాలియన్ పోలీస్ యూనిట్లో తెలంగాణ హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు ముఖ్య అతిథిగా పాల్గొని హెూమ్ గార్డ్ సిబ్బంది అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని అభినందించారు.రాష్ట్ర ప్రజల రక్షణ,శాంతి భద్రతా పరిరక్షణలో హెూమ్ గార్డ్స్ సిబ్బంది చేస్తున్న సేవలు వినమ్రత, క్రమశిక్షణ,నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పండుగలు,ప్రజా కార్యక్రమాలు ప్రమాదాలు రక్షణ చర్యలు మొదలైన కీలక సందర్భాల్లో ప్రజల కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందిస్తున్న హెూమ్ గార్డ్స్,పోలీస్ శాఖకు బలమైన తోడ్పాటును అందిస్తున్నారని కమాండెంట్ అన్నారు.తమకు కేటాయించిన డ్యూటీలో నిర్లక్ష్యం చూపకుండా ఉద్యోగాన్ని చక్కగా నిర్వర్తించాలని ఇచ్చినటువంటి సంక్షేమాన్ని చక్కగా వినియోగించుకొని కష్ట సమయాల్లో ఒకరికొకరు సహాయపడుతూ ఆరోగ్యంగా కలిసిమెలిసి ఉండాలని ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్లను ధరించే విధాంగ చెప్పాలని భవిష్యత్తులో కూడా తమ నైపుణ్యం



పెంపొందించుకొని మరింత ప్రజాసేవలో ముందుండాలని ఉత్తమ సేవ అందిస్తున్న హెూంగార్డు శ్రీకాంత్, ధనుంజయ్,అశోక్ లకు కమాండెంట్ జ్ఞాపికను బహుకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ పాణి,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ధర్మారావు, నర్సింహారాజు,ఆర్పి సింగ్, రాజేశం ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత జాతుల వైతాళికుడు అంబేద్కర్

-పెద్దమారూర్‌లో అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళులు
-అంబేద్కర్ బాటలో నడవాలని యువత సంకల్పం



**చిన్నంబావి ప్రజా జ్యోతి**

చిన్నంబావి మండల పరిధిలో పెద్ద మారూర్ గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా జరిగింది. జాంబవ యూత్ మిత్రబృందం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాంబవ యూత్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా జీవితంలో మహెూన్నత నేతగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన కన్న కలలను నిజం చేయాలంటే కుల, మత, రాజకీయ భేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాంబవ యూత్ యువజన సంఘం నాయకులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు, డా. బి.ఆర్. అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## సాయి ఈశ్వర చారి మృతి పై స్వర్ణ కార సంఘం ఘన నివాళులు



**వనపర్తి టౌన్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

బీసీ సామాజిక వర్గ కార్యదర్శిగా పనిచేస్తున్న స్వర్ణ కార జాతికి చెందిన సాయి ఈశ్వర చారి బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై తీవ్ర మనస్థాపానికి గురై, హైదరాబాద్‌లోని న్యూస్ కార్యాలయం వద్ద విషాదకర నిర్ణయం తీసుకున్న ఘటనలో గాయాలతో చికిత్స పొందుతూ శనివారం నాడు మరణించారు. ఆయన అనూహ్య మరణం పట్ల బీసీ వర్గాలు మరియు స్వర్ణ కార సమాజం లోతైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బీసీ వర్గాల హక్కుల కోసం, బీసీల కోసం పోరాడుతూ చేసిన ఈ త్యాగాన్ని స్మరించుకుంటూ, శనివారం నాడు పట్టణ స్వర్ణ కార సంఘం తరపున సాయి ఈశ్వర చారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర చారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, బీసీ వర్గాల కోసం ఆయన చేసిన కృషిని స్వర్ణ కార సంఘం నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం అధ్యక్షుడు గన్నోజు మోహన చారి, ప్రధాన కార్యదర్శి రమేష్ ఆచారి, కార్యవర్గ సభ్యులు రమేష్ ఆచారి, తిరుమలేష్ చారి, బ్రహ్మం చారి, ప్రసాద్ చారి, అజయ్ చారి పాల్గొన్నారు.

## గుణ్ముక్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**6-డిసెంబర్ ధన్వాడ (ప్రజా జ్యోతి)**

నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండలంలోని గుణ్ముక్ల గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ ప్రతినిధులు యువత పెద్దలు కలిసి ఘనంగా నిర్వహించారు డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సామాజిక సమానత్వం విద్య న్యాయ పరిరక్షణలో అంబేద్కర్ పాత్రను స్ఫూర్తిదాయకంగా స్మరించుకున్నారు అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేసేలా అందరు కృషి చేస్తామన్నారు కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు





# జాతీయ స్థాయిలో మెరిసిన మహబూబ్ నగర్ యువ ఆర్చర్లు

## క్రీడా ప్రోత్సాహానికి ప్రభుత్వకృషి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ యువ క్రీడాకారుల ప్రతిభ దేశస్థాయిలో వెలుగొందుతున్నదని, క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వారణాసిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్–14, 69వ జాతీయ ఆర్చరీ చాంపియన్షిప్‌లో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన టీమ్ దేశవ్యాప్తంగా మొదటి స్థానాన్ని సాధించడం విశేషమని అన్నారు.
ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన ఆర్చర్లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. యువత చూపిన ప్రతిభపై ఆయన అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "మహబూబ్ నగర్ నుండి జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం కేవలం విజయం కాదు, జిల్లాకు గౌరవం. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లలో కూడా నిలబడేలా కోచింగ్, పరికరాలు, మౌలిక సదుపాయాలు అన్నింటినీ ఏర్పాటు చేయడానికి నేను కట్టుబడి ఉన్నాను" అని అన్నారు. ఈ విజయంతో మరింత ధైర్యం, నమ్మకం సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాకారులకు సూచించారు. పిల్లల కృషిని మెచ్చుకుంటూ "మీలో ఉన్న లక్ష్యం, క్రమశిక్షణ, కృషి ఇవే భవిష్యత్తు విజయాల బాట" అని ప్రేరణ నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్చరీ కోచ్ జ్ఞానేశ్వర్, యువ ఆర్చర్లు సమీక్ష, శార్వాణి, డి. సమీక్ష, ఇషా సిద్దిఖీ, సాయి మనీశ్వర్, శ్రావణి, కృతిక్ శ్రీవాత్సవ, స్మృతి సన్నిబా పాల్గొన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

# ఇంటింటా ప్రచారం- మంగి ఆశకు ప్రజల ఆదరణ



**మహబూబ్ నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )**
ఇప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మంగి ఆశ విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రతి వీధి, ప్రతి ఇంటికి చేరుకుంటూ ప్రజలను ప్రత్యక్షంగా కలవడం ద్వారా గ్రామ సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తన ఎన్నికల ప్రచారం సందర్భంగా మంగి ఆశ మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, సామాన్యుల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. ఇప్పటివరకు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి, కాలువల సమస్యలు, పంచాయతీ సేవల్లో పారదర్శకత లేకపోవడం వంటి అంశాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న మంగి ఆశ ప్రతి కుటుంబం అభిప్రాయాన్ని శ్రద్ధగా వింటూ, అభివృద్ధి పై తమ అంచనాలు, అవసరాలు తెలుసుకుంటున్నట్లు తెలుస్తోంది. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చే లక్ష్యంతో నిస్వార్థ సేవ చేయాలన్న సంకల్పం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, యువత, మహిళలు, వృద్ధులు పాల్గొంటూ మద్దతు తెలుపుతున్నారు. గ్రామంలో చోటు చేసుకుంటున్న ఈ ప్రచార వేడి ఎన్నికల సందర్భంగా మరింత ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ప్రజల ఆదరణతో మంగి ఆశ ఎన్నికల పోటీలో ముందంజలో సాగుతున్నట్లు తెలుస్తోంది.

## ఉంగరం గుర్తుకు మద్దతు ఇవ్వండి :స్వతంత్ర అభ్యర్థి నాగమణి ప్రచార జోరు

**మహబూబ్ నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )**
ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల హోరాహోరీ పోటీలో స్వతంత్ర అభ్యర్థి నాగమణి ఉంగరం గుర్తుతో బరిలోకి దిగారు. గ్రామంలో ఇంటింటి తిరిగి ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తూ ప్రజలను సమీపిస్తున్న ఆమె, అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రచారంలో మాట్లాడిన నాగమణి "గ్రామ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాను. అభివృద్ధి, పారదర్శక పాలన, అందరికీ సమాన అవకాశాలు ఇవే నా ఎన్నికల హామీలు" అని తెలిపారు. ప్రచారం సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్య, రోడ్ల మరమ్మత్తులు, కాలువల సమస్యలు వంటి అంశాలను వివరించగా, వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రవి, మహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు. గ్రామంలో పెరుగుతున్న ప్రజా ఆదరణతో నాగమణి ప్రచారం మరింత ఉత్సాహాన్ని అందుకుంది.



## గువ్వలదిన్నెలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 69వవర్ధంతి వేడుకలు



**గద్వాల డిసెంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామ ప్రజలు,సీనియర్ నాయకులు భారీగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ జంబయ్య మాదిగ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు భారత అభివృద్ధికి పునాది వేశాయని నాయకులు తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను,ఆలోచన విధానాలను అనుసరించినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని వారు పేర్కొన్నారు.గువ్వలదిన్నె గ్రామ ప్రజలు కుల-మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మాషప్ప,సి. నరసింహులు,కాంగ్రెస్ నాయకులు హనుమంతు,నరసింహులు,మహాదేవ్,సి.వీరేష్,ఎం ఆర్ పి ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు మద్దతు ఇవ్వండి స్వతంత్ర అభ్యర్థి కే. మంగమ్మ పిలుపు



**మహబూబ్ నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )**
ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఈ క్రమంలో స్వతంత్ర అభ్యర్థి కే. మంగమ్మ ఇంటింటికి చేరుతూ తనకు మద్దతు అందించాల్సిందిగా ప్రజలను కోరుతున్నారు. ప్రచారంలో మాట్లాడిన మంగమ్మ "గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి కుటుంబ సమస్యలను వినడం మరియు పరిష్కరించడం నా తొలి కర్తవ్యం. నాకు ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో ఇప్పటి వరకు ఎవరి ఒత్తిడికీ లోబడకుండా నడిచానని పేర్కొన్న మంగమ్మ గ్రామ ప్రజలకు దగ్గరగా ఉండి, వారి సమస్యలను అర్థం చేసుకుంటూ సేవ చేయడమే తన లక్ష్యమని చెప్పారు.
"నా నిజాయితీ, సేవాభావాన్ని గుర్తించి ఎన్నికల్లో కత్తెర గుర్తు చూసి ఓటు వేసి నన్ను గెలిపించండి" అని ఆమె కోరారు. ప్రచారం సందర్భంగా మహిళలు, యువత, వృద్ధులు పాల్గొన్నారు. గ్రామ ఎన్నికలలో ఈ కొత్త పోటీ జోష్‌కు కారణమవుతోంది.

## మాచన్‌పల్లిలో ప్రచార వేడి

### కాంగ్రెస్ అభ్యర్థి వెంకటయ్యకు ప్రజాభిమాన స్పందన



**మహబూబ్ నగర్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )**
గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మాచన్‌పల్లిలో రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటయ్య ఇంటింటి తిరిగి ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తూ ప్రజల అండను సొంతం చేసుకుంటున్నారు. ప్రచారంలో గ్రామ ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకుంటూ వారితో ముఖాముఖి సంభాషించిన వెంకటయ్య మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి వర్గానికి సమాన న్యాయం ఇవే నా సంకల్పం. ప్రజల ఆశల్ని నెరవేర్చగల నాయకత్వం అవసరమైందే తప్ప, కేవలం రాజకీయమే కాదు" అన్నారు.
ప్రజల మద్దతే అభివృద్ధి పునాది అని పేర్కొన్న ఆయన రానున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తు చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు, తాగునీటి సమస్యలు, వీధిదీపాల లోపాలు, రోడ్ల మెరుగుదల వంటి అంశాలపై ప్రజలు వివరించగా, వీటన్నింటిని ఎన్నికల అనంతరం ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు, స్థానిక నాయకులు పాల్గొనగా, గ్రామంలో వెంకటయ్య ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది.

## కోళ్ల బొజ్జమ్మకు నివాళి

**కొల్లాపూర్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**
ఎన్మన బెట్ల గ్రామంలో కోళ్ల బోజ్జమ్మ నిన్న ఉదయం చనిపోయారు ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుసుకుని బాధితుల ఇంటి దగ్గరికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్రావు. బాధితుల కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు 12,000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అన్నుంచి కుటుంబ సభ్యులకు అధైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన రవీందర్ రెడ్డి.

**చిన్నంబావి, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

: మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శనివారం ఉదయం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..అనంతరం హాస్టల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిసిస్తూ – మన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అస్తమించిన ఈరోజును ప్రతి సంవత్సరం డిసెంబర్ 6 న ““మహాపరినిర్వాణ దివస్””గా జరుపుకుంటూ,ఆయనను,ఆయన బడుగు,బలహీన వర్గాలకు చేసిన సేవలు స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నివాళులు అర్పిస్తూ “జై భీమ్” నినాదానాలతో నిర్వహిస్తారు.1891 ఏప్రిల్ 14 న జన్మించిన ఆయన 1956 డిసెంబర్ 6 న మరణించారు.భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి.ఇందులో ఆయన కీలకపాత్ర పోషించారు.రిజర్వేషన్ల కోసం ఎన్నో సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి,చివరికి పట్టు వదలని విక్రమార్కుడిలా వాటిని సాధించడానికి అయన చేసిన ప్రత్యేక కృషి వలనే ఈనాడు దేశంలో ఎందరో ఉన్నత చదువులు చదివి,ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడి ఆర్థికంగా,సామాజికంగా ఎంతో ఎత్తుకు ఎదిగారు.ఎదుగుతున్నారు.ఆయన మంచి ఆర్థికవేత్త,సంఘ సంస్కర్త,దళిత,మహిళా,కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి.మరియు కుల వివక్ష నిర్మూలనకు,సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరివరకు పోరాడాడు.ఒకవైపు రాజకీయ నాయకుడిగా చురుగ్గారాజకీయాలలో పాల్గొంటూనే,మరోపక్క ప్రముఖ న్యాయవాదిగా పని చేస్తూనే ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు.తన జీవితంలో ప్రజలను ఆలోచింపజేసి,వారిని చైతన్యపరిచే ఎన్నో రచనలు,ప్రసంగాలు



చేశారు.ముఖ్యంగా “ బోధించు.సమీకరించు”అనే సిద్ధాంతం నమ్మి ముందుకెళ్లారు.ఆయన చేసిన కృషికి మెచ్చిన భారత ప్రభుత్వం అయన మరణానంతరం 1990 లో అత్యున్నత పురస్కారం అయిన “భారతరత్న”ప్రకటించింది.అంబేద్కర్ చేసిన సేవలు ఎప్పుడు,ఎవ్వరు మరువరాదన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,హాస్టల్ విద్యార్థులు,వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతన్‌పల్లి రాజకీయాల్లో కొత్త ఊపు

**– యువత, మహిళల్లో ఖాదర్‌కు పెరుగుతున్న మద్దతు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ని పోతన్‌పల్లి గ్రామంలో ఈసారి స్థానిక రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది. గతంలో ఎప్పటికప్పుడు గెలుస్తూ వచ్చిన నాయకులు గ్రామ అభివృద్ధిపై సరైన దృష్టి పెట్టలేదన్న ఆవేదన గ్రామ ప్రజల్లో, ముఖ్యంగా యువత మరియు మహిళల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

స్థానికులు చెబుతున్నట్లుగా అభివృద్ధి లేకపోవడం, మౌలిక సదుపాయాల లోపం, సమస్యలకు స్పందన లేకపోవడం వంటివి ఈసారి ఓటర్ల తీరు మారేందుకు దారి తీసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ బలపరిచిన కొత్త అభ్యర్థి ఖాదర్ వైపు యువత మరియు మహిళలు ఆసక్తిగా చూస్తున్నట్లు తెలుస్తోంది. ఖాదర్ గ్రామ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికను సూచిస్తూ రోడ్లు, విద్య, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారం తన ప్రాధాన్యతగా చేసుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. యువత, మహిళల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఖాదర్ ఇచ్చిన హామీలు స్థానికుల్లో విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి.

గ్రామంలో పెరుగుతున్న చర్చలు, ప్రజా అభిప్రాయాలన్నీ చూస్తే ఖాదర్‌కు మద్దతు గణనీయంగా పెరుగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పోతన్‌పల్లి రాజకీయ పటంలో ఈసారి మార్పు స్పష్టంగా కనిపిస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు



# సైబర్ మోసాలకు చెక్.. అవగాహనతోనే రక్షణ

**– ఆసుపత్రిలో 'ఫ్రాడ్ కు ఫుల్ స్టాప్' కార్యక్రమం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సైబర్ నేరాలను అరికట్టేందుకు అవగాహన అత్యంత కీలకమని పోలీసు విభాగం స్పష్టం చేసింది. మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలో “సైబర్ నేరాల అవగాహన%–% ఫ్రాడ్ కు ఫుల్ స్టాప్” కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ తన సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి వయసువారు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ఓ టి పి మోసాలు, నకిలీ బ్యాంక్ కాల్స్, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, సోషల్ మీడియా అకౌంట్ హ్యాకింగ్, అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరిగే ఫిషింగ్ వంటి మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని, అనుమానాస్పద లింకులు, ఫ్రాడ్ మెసేజ్‌లు లేదా కాల్స్‌ను వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు కాల్ చేయాలని, లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.




సైబర్ భద్రతపై ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే మోసాలను చాలా వరకు నివారించవచ్చని ఇన్స్పెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, రోగులు, వారి బంధువులు పాల్గొన్నారు.

# చక్ర స్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు





**మల్దకల్ డీసీఎం06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిశిలా వాసుడు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజు శనివారం స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. శేషదాసుల చత్రంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను అభిషేకాలు పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలు ముగింపు పలికారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు మాట్లాడుతూ,ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో విజయవంతంగా జరిగాయని భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈఓ సత్య చంద్రారెడ్డి మాట్లాడుతూ,దేవాదాయ శాఖ భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వాల్మీకి పూజారులు,భక్తులు,దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి 6వవర్ధంతి

**కొల్లాపూర్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి**

మాచినేనిపల్లి గ్రామంలో రత్న ప్రభాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన గ్రామ యువకులు ప్రజలుగాదెల రత్న ప్రభాకర్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా మాచినేనిపల్లి గ్రామంలోఘనంగా నిర్వహించిన గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారిచే ఘన నివాళు లుముందుగా గ్రామ ప్రజలు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారుతదనంతరం ఆయనగ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అదేవిధంగా గ్రామస్థులకుఆయనతో ఉన్న సంబంధాలు అదేవిధంగా వారికి చేసిన సేవలను మరియు కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాలలో ఎన్నో గ్రామాలకు ఆర్థిక సహాయం చేసిన సహాయాన్ని చరిత్రగా గ్రామ ప్రజలం మరువలేనని గుర్తు చేసుకున్నారు.క్రీ.శే.గాదెల రత్నప్రభాకర్ రెడ్డి గారి6వ.వర్ధంతి సందర్భంగా వారి వర్ధంతి వేడుకలను గ్రామ ప్రజలు యువకులు గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చరిటబుల్ ట్రసు నిర్వహించారు.




# ఫుట్‌బాల్ గుర్తుకు మద్దతు ఇవ్వండి

**పద్మ విజ్ఞప్తి**

**ఇంటింటి ప్రచారంతో ప్రజల్లో విశేష స్పందన**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఇప్పలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పద్మ ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రహదారుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పద్మ హామీ ఇచ్చారు. ప్రజల మాట వింటూ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు.ప్రచారం సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలను కలుసుకుని తన గుర్తు అయిన ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సాదాసీదా మనసుతో మాట్లాడుతున్న పద్మకు గ్రామస్తులు మంచి స్పందన ఇస్తున్నట్లు కనిపించింది. గ్రామంలో సాగుతున్న జనసంచారం, ప్రజల్లోని ఆసక్తి చూస్తే పద్మ ప్రచారం ఊపందుకుంటున్నట్లు కనిపిస్తోంది.



# ఘనంగా హెూంగార్డ్ 63వ, రైసింగ్ డే వేడుకలు

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 06ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం హెూంగార్డ్ 63వ,రైజింగ్ డే వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు అతిథిగా హాజరైన గౌరవ వందనం స్వీకరించిహెూంగార్డుల సేవలను అభినందించి హెూంగార్డుల పనితీరు జిల్లా స్థాయిలో ప్రశంసనీయమన్నారు.జిల్లా లో 175 మంది హెూంగార్డుల అందులో 160 మంది పురుషులు,15 మహిళలు మొత్తం 175 మంది %ఎ+౦% సేవలందిస్తున్నారని %ాణ ఎ+౦% 14 మందితో కలిపి మొత్తం 189 మంది హెూంగార్డ్ లుఉన్నారని అన్నారు.జిల్లాలో %ఝుఉఅఅస్త్ర ఎ+౦% లేకుండా డ్యూటీ పంపిణీ జరుగుతుందని జిల్లాపోలీస్ శాఖ ప్రణాళికతో ప్రతి %ఎ+% కి %+ణ డ ాణ% విధుల్లో అవకాశం కల్పించడం జరిగిందని,%ఎ+% ల కుటుంబాలకు ఇన్సూరెన్స్ సహాయం ఉందని,జిల్లాలో ఇప్పటి వరకు 12 మంది హెూంగార్డ్ లుమృతిచెందగా,హెూంగార్డ్ - 883 పర్వతస్వామి కుటుంబానికి 38 లక్షల ఇన్సూరెన్స్ అమౌంట్ అందజేయడం జరిగిందని, హెూంగార్డ్ 940 వెంకటస్వామి కేసు ప్రాసెస్‌లో ఉందని,హెూంగార్డ్808 బాలస్వామికి రూ.5 లక్షలు రాగ్నల్ కంపెనీ ఇన్సూరెన్స్ క్లైయిమ్ అయ్యిందన్నారు. సర్కారు తరఫున 02-01-2025 తర్వాత మరణించిన హెూంగార్డ్ లకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా,హెూంగార్డ్755 దశరథం కుటుంబానికి మొత్తం క్లయిమ్ అయ్యిందని అన్నారు.కారుణ్య నియామకాలకు డేటా సేకరణ పూర్తి అయ్యిందని,హైద్రాబాద్ %=వీ% ఆదేశాల మేరకు జిల్లాలో కారుణ్య నియామకాల వివరాల సేకరణ జరిగిందని అన్నారు.హెూంగార్డ్ ల కెరీర్ పురోగతి కాంక్రైట్ ఫలితాలు జిల్లాలో 15 మంది హెూంగార్డ్ లు కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందడం జరిగిందని అదనంగా 4 మంది %ాణ ఎ+%లు కూడా కానిస్టేబుల్ పోస్టులు సాధించడంజరిగిందని అన్నారు.ఆరోగ్య భద్రత కోసం ఆక్సిస్ బ్యాంక్‌తో ప్రత్యేక కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రతిహెూంగార్డ్ కి ఆక్సిస్ బ్యాంక్ అకౌంట్లు ఉండడంతో32 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌పై హెూంగార్డ్

ల ద్వారా అవగాహన కల్పించి జిల్లా స్థాయిలో ప్రత్యేక అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తమని అన్నారు.అదేవిదంగా హెూంగార్డ్ లకు కిట్ ఆర్టికల్స్ పంపిణీ, యూనిఫామ్ అలౌన్స్ మంజూరు అయిందనిఅన్నారు.ఈ వేడుకలలో నాగర్ కర్నూల్ %ఋూ% శ్రీనివాసులు,సిఐ అశోక్ రెడ్డి,ఆర్ ఐ జగన్, రాఘవరావు,ఎస్ ఐ గోవర్ధన్,ఆర్ ఎస్.ఐ గౌస్ పాషా,ప్రశాంత్,కళ్యాణ్,హెూంగార్డులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు,89 వార్డు సభ్యులుగా 346 నామినేషన్లు దాఖలు

## ఎంపీడీఓ. సుర్ణ ఆదర్శ్ గౌడ్

**చిన్నంబావి డిసెంబర్ 6 ( ప్రజాజ్యోతి)**



చిన్నంబావి మండల పరిధిలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మూడో విడత శుక్రవారంతో ముగిసింది. ఐదో తేదీ రాత్రి 9 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగినట్లు మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ తెలిపారు. మొత్తం 17 గ్రామ పంచాయతీలలో కలిపి సర్పంచ్ పదవికి 89 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 346 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన వెల్లడించారు.మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ వారీగా దాఖలైన నామినేషన్లు క్రింది విధంగా ఉన్నాయి:

అమ్మాయిపల్లి %–% సర్పంచ్: 6, వార్డు సభ్యులు: 25
అయ్యవారిపల్లి %–% సర్పంచ్: 4, వార్డు సభ్యులు: 16
బెక్కెం %–% సర్పంచ్: 3, వార్డు సభ్యులు: 25
చెల్లెపాడు %–% సర్పంచ్: 3, వార్డు సభ్యులు: 14
చిన్న మారూర్ %–% సర్పంచ్: 4, వార్డు సభ్యులు 18
చిన్నంబావి %–% సర్పంచ్: 6, వార్డు సభ్యులు 7
దగడపల్లి %–% సర్పంచ్: 4. వార్డు సభ్యులు 31
గడ్డ బస్వాపురం %–% సర్పంచ్: 3, వార్డు సభ్యులు 6
గూడెం %–% సర్పంచ్ 5, వార్డు సభ్యులు: 21
కాలూర్ %–% సర్పంచ్: 3, వార్డు సభ్యులు: 16
కొప్పునూర్ %–% సర్పంచ్: 5, వార్డు సభ్యులు: 31
లక్ష్మీపల్లి %–% సర్పంచ్: 11, వార్డు సభ్యులు: 20
మియాపూర్ %–% సర్పంచ్: 7, వార్డు సభ్యులు: 21
పెద్ద దగడ %–% సర్పంచ్: 10, వార్డు సభ్యులు: 27
పెద్దమారూర్ %–% సర్పంచ్: 6, వార్డు సభ్యులు: 32
వెలగొండ %–% సర్పంచ్: 4, వార్డు సభ్యులు: 20
వెల్లటూరు %–% సర్పంచ్: 4, వార్డు సభ్యులు: 16

నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో,అదర్శ్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

# చిట్లంకుంట కాంగ్రెస్ అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు దాఖాలు

## అధిష్టానం ప్రకటన కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**



పదరా మండలంలోని చిట్లం కుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీన నామినేషన్ దాఖలు చేసిన సంఘటన చోటుచేసుకుంది.. అభ్యర్థుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి ఇస్లావత్ మునిలాల్ గతంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా 2019లో ఓటమి చందాగా ఎంపీటీసీగా పి ఎస్ సి చైర్మన్ గా ఓటమి పాలైన అభ్యర్థి తమకే సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించాలని నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అదేవిధంగా మూడవత్ రాములు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఇరువురు అభ్యర్థులు అధిష్టానం ఎవరికి అవకాశమిస్తే వాళ్లు బరిలో ఉంటామని స్పష్టం చేశారు. కాగా ఇద్దరు వ్యక్తులు ఒకే పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేయడం ద్వారా ఇటు



నాయకులకు కార్యకర్తలకు విస్మయానికి గురి చేసింది అధిష్టానం ఎవరికీ టికెట్ కేటాయిస్తుందో కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. అధిష్టానం మేరకే ఇద్దరు అభ్యర్థులు కట్టుబడి ఉన్నట్లు కార్యకర్తల ద్వారా విశ్వసనీయమైన సమాచారం ఉంది. నామినేషన్ల కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రేనయ్య,పల్లె వీరయ్య ఎల్లయ్య పెల్గూరి శ్రీరాములు ఎండి బాబా సాంబార్ల దాసు ఎం సేవ్య వెంకటేష్ నాయకులు తదితరులు ఉన్నారు



# తైక్వాండో పోటిల్లో నాగర్ కర్నూల్ విద్యార్థుల ప్రతిభ

### -గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు
### -అభినందించిన లయన్ డా.తెప్ప శ్రీనివాస్

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 06ప్రజా జ్యోతి**



రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనపర్చి బంగారుపథకాలు సాధించారు.శనివారం హైద్రాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సెకండ్ తెలంగాణ స్టేట్ ఇంటర్ స్కూల్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన విద్యార్థులు నాలుగు గోల్డ్ మెడల్స్ తోపాటు ఒక సిల్వర్ మెడల్ సాధించారు. పుంసేసబ్ జూనియర్ విభాగంలో రితిక సాగర్ గోల్డ్ మెడల్,ఉప్పల శ్రావ్య గోల్డ్ మెడల్,వేముల రుద్ర అనిల్ గోల్డ్ మెడల్,చిత్తముని ప్రణీత్ గోల్డ్ మెడల్ సాధించారు.అదేవిదంగా క్యోరుగి సబ్ జూనియర్ (ఫైట్ విభాగంలో) రితిక సాగర్ సిల్వర్ మెడల్ సాధించారు.మెడల్ సాధించిన విద్యార్థులను నాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ డాక్టర్. తెప్ప శ్రీనివాస్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ ఏ.రవికుమార్,జిల్లాతైక్వాండో అసోసియేషన్ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

## టీచర్ సపోర్టివ్ గ్రూప్ విద్యార్థుల సంఖ్య తగ్గించండి

**కృష్ణ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**



మండలం ఎంపీపీఎస్ ఖాన్ దొడ్డి పాఠశాలను ఫౌండేషనల్ లి టరసీ అండ్ న్యూమరసీ నెలవారి సందర్శనలో భాగంగా గుడె బల్లూర్ కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా 3వ తరగతి తెలుగును బోధిస్తున్న మోహన్ తరగతి ని పరిశీలించారు. 3వ తరగతి తెలుగు అమ్మ పాఠ్యాంశంను విద్యార్థుల చేత బోర్డుపై ఉన్న పదాలను చదివించి, అభినందించి,టీచర్ సపోర్టివ్ గ్రూప్ విద్యార్థుల సంఖ్యను క్రమంగా తగ్గించాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మూడో తరగతి విద్యార్థులకు గణితంలో కూడా చతుర్విధ ప్రక్రియలతో పాటు రాత సమస్యలు కూడా వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. పాఠశాల వాతావరణం తరగతి గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజనంలో నాణ్యతపాటించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలు ఇవ్వడం జరిగింది.పాఠశాల విధులలో ప్రధానోపాధ్యాయులు. మోహన్, డాక్యా నాయక్, మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు.

## పిల్లల మర్రి జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

మహబూబ్ నగర్ డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలో ప్రతి సంవత్సరం జరిగే సంప్రదాయ పిల్లల మర్రి జాతర ఈ నెల 19న బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు జాతర నిర్వాహకులు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పిల్లల మర్రి జాతర గ్రామీణ సాంప్రదాయాలు, కళాచారాలు, స్థానిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. చిన్నారుల్లో సాంప్రదాయ సాంస్కృతిక విలువలు పెంపొందేలా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు వివరించారు. ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో స్థానికులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొంటారని, ఈసారి కూడా విస్తృత స్థాయిలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, బెక్కం జనార్ధన్, డాక్టర్ ప్రతిభ, జగపతి రావు, నాగభూషణం, నరేష్, రాజు సింహుడు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. జాతర విజయవంతం కావడానికి అవసరమైన సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

